ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్


తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -154 | పేజీలు - 8 | వెల ₹03/- | గురువారం 10 సెప్టెంబర్ 2026



ప్రతి వారం ప్రజల మధ్యనే

కోనసీమ జిల్లా 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ లో సీఎం చంద్రబాబు

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు

గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించినట్టు వెల్లడి

భూమికి పూర్తి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు

రూ.240 కోట్లతో ఈపీడీసీఎల్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



పి.గన్నవరం సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):
సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచదవ పండువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' గ్రామసభలో ఆయన

మిగతా 2లో.

10వేల కోట్లతో రైల్వే కారిడార్లు



దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్

ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్

నాలుగు పరిధిలో 5 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు

దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులు

7 రైల్వే కారిడార్లలో 4 లేన్ల ట్రాక్ నిర్మాణం

తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం

4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు

పెరిగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం

రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మీడియాకు వెల్లడించిన అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):
రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్–కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది.

మిగతా 2లో.

ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు

షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన

15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన

19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా రూపకల్పన



అమరావతి సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని

మిగతా 2లో.

జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు

మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్

2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం

బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన

2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన

'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్



అమరావతి సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.

మిగతా 2లో.

కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..

1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ

తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు

దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత

రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై ఆరోపణ



హైదరాబాద్ సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై

మిగతా 2లో.

సెప్టెంబర్‌లో సాలకట్ల, అక్టోబర్‌లో

నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల షెడ్యూల్‌తో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ

తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన చైర్మన్ బీఆర్ నాయుడు

ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటన



2లో.

నర్సీపట్నంలో 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ

నర్సీపట్నంలో ఘనంగా 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ...

స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు

ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేశ్ వరకు బీసీలకు టీడీపీ అండగా నిలిచిందని నేతల ప్రసంగం

గత వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందని విమర్శలు

రాబోయే స్థానిక ఎన్నికల్లో సమర్థులైన బీసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు



2లో.

నేడు 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు

జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు సమావేశం

జీఎస్డీపీ, సూపర్ 6, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్‌పై మొదటిరోజు చర్చ

2వ రోజు ఇ-గవర్నెన్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్‌తో పాటు పలు అంశాలపై సమీక్ష



2లో.

తెలంగాణ పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

పీఆర్‌సీ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా కీలక అడుగు

నివేదిక త్వరగా ఇవ్వాలని పీఆర్‌సీ చైర్మన్‌కు సీఎస్ లేఖ

రెండో పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో నిర్ణయం

బకాయి డీఏల విడుదలపై ఉద్యోగుల నుంచి డిమాండ్లు

ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగ సంఘాల ఒత్తిడి



2లో.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

10వేల కోట్లతో రైల్వే కారిడార్లు

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం–రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029–30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది. బుల్లెట్ రైలు ప్రారంభోత్సవం 2027లో జరగనుంది. దీని నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయి. వచ్చే ఏడాది మే–జూన్ నాటికి టెస్టింగ్? కోసం రైలు పట్టాలపైకి వస్తుంది. టెస్టింగ్? పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. ఇందులో, అరక్కోణం– రేణిగుంట సెక్షన్‌లో 77 కి.మీ.పొడవుతో 3, 4 లేన్ల నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఘట్‌కేసర్–కాజీపేట మధ్య 110 కి.మీ. పొడవుతో నాలుగో లేన్ నిర్మాణానికి రూ.2,419 కోట్లతో ఆమోదం లభించింది. దీంతో పాటు వైట్‌ఫీల్డ్–బంగారుపేట మధ్య 47 కిలోమీటర్ల పొడవుతో 3, 4 లైన్ల నిర్మాణం, 159 కిలోమీటర్ల మేర సేలం–కరూర్–దుండిగల్ డబ్లింగ్, 147 కిలోమీటర్ల మేర హోసూర్–ఒమలూరు డబ్లింగ్‌కు ఆమోదం లభించింది.ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో రైళ్ల రాకపోకల సామర్థ్యం పెరిగి, రద్దీ తగ్గునున్నట్లు ప్రభుత్వం అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు రైలు మార్గాలు మెరుగుపడనున్నట్లు తెలిపింది. తారాతరిణి ఆలయం, జగన్నాథ ఆలయం(ఝార్సుగూడ సమీపంలోని పురాతన ఆలయం), బంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్, అమర్‌కంటక్ ఆలయం, అచానక్‌మార్ టైగర్ రిజర్వ్ వంటి ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాలకు రైలు కనెక్టివిటీ పెరుగుతుందని అంచనా వేసింది. దీంతో పాటు సరుకు రవాణాకు కూడా ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు వంటి సరుకుల రవాణా సులభతరం కానుంది. దీనివల్ల ఏడాదికి అదనంగా సుమారు 47 మిలియన్ టన్నుల సరుకు రవాణాకు మార్గం సులభతరం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా బహుళ– రవాణా అనుసంధానాన్ని, లాజిస్టిక్ సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పీఎం గతి శక్తి నేషనల్? మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులు ప్రణాళిక రచించారు. ఈ ప్రాజెక్టులు ప్రజలు, వస్తువులు, సేవల రవాణాకు నిరంతరాయ అనుసంధానాన్ని అందిస్తాయని ప్రభుత్వం అభిప్రాయపడింది. రైల్వే నెట్‌వర్క్ పెరగడం వల్ల దేశంలో చమురు దిగుమతులు తగ్గుతాయని అభిప్రాయపడింది. దాదాపు 12 కోట్ల లీటర్ల చమురు దిగుమతి ఆదా అవుతుందని తెలిపింది. అలాగే, 62 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని పేర్కొంది.

ప్రతి వారం ప్రజల మధ్యనే

మొదటిపేజీ తరువాయి

ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు.

ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టనుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

భూమికి భద్రత.. గత ప్రభుత్వ పాపాల ప్రక్షాళన

ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తారుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు.

"రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ–కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం"అని చంద్రబాబు వివరించారు.

రికార్డు స్థాయిలో రెవెన్యూ సంస్కరణలు

భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నామని ప్రకటించారు. "గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం

భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ కక్షతో కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు ఆలస్యమైందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఢిల్లీలో సంజీవనిలా పనిచేసిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన గ్రిడ్ ఆధునీకరణ, 3–ఫేజ్ విద్యుత్ సరఫరా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీశ్, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో సాలకట్ల, అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల షెడ్యూల్‌తో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ

తిరుమల సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఖరారు చేసింది. 2026 సంవత్సరానికి గాను సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఇప్పటి నుంచే ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది.

ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబరు 15న సీఎం చంద్రబాబు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పాలకమండలి సభ్యులు బుధవారం తిరుమలలో ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే వాహన సేవలు, ఇతర ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు సులభంగా తెలియజేసేందుకు దీనిని రూపొందించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు.

ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కూడా బ్రహ్మోత్సవాల వివరాలను పంచుకున్నారు. టీటీడీ ప్రకటనతో శ్రీవారి భక్తుల్లో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది.

నర్సీపట్నంలో ఘనంగా 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ...

నర్సీపట్నం సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నర్సీపట్నంలో 'జయహో బీసీ' పేరిట భారీ కృతజ్ఞతా సభ జరిగింది. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర మంత్రులు, టీడీపీ అగ్రనేతలు హాజరై బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కాలం నుంచే బీసీలకు రాజ్యాధికారంలో పెద్దపీట వేశారని గుర్తుచేశారు. "గత గౌడ్డలి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 మంది బీసీ నాయకులకు పదవులు లేకుండా చేసింది. కానీ, చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దీనివల్ల దాదాపు 45,000 మంది బీసీలు సర్పంచులుగా, వేలాది మంది ఎంపీటీసీలుగా, వందలాది మంది మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశం లభించింది" అని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లోని పెద్దలు సమర్థులైన,



నిజాయితీపరులైన బీసీ అభ్యర్థులను ఎన్నుకోవాలని, వారికి పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.

రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఇది బీసీల ఆత్మగౌరవ సభ అని అన్నారు. "1983కి ముందు బీసీల బతుకులు ఎలా ఉండేవో గుర్తుచేసుకోవాలి. ఎన్టీఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చారు. ఆయన 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు నాయుడు దాన్ని 34 శాతానికి పెంచారు. కానీ జగన్మోహన్ రెడ్డి బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, వారిని అణచివేయాలని చూశారు. బీసీల రక్తంలో పసుపు ఉంది, భయపడే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీల భవిష్యత్తుకు ఈ 34 శాతం రిజర్వేషన్లు బంగారు బాట వేస్తాయని అన్నారు. "గత ప్రభుత్వంలో బీసీ నాయకులపై రాజకీయ కక్షతో దాడులు చేసి, వారి ఆస్తులను ధ్వంసం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం కోసం సబ్ కమిటీ వేసింది. రాజకీయంగా ఇంకా ప్రాతినిధ్యం లభించని బీసీ కులాలకు సైతం భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తాం. ఇది లోకేష్ గారి మాటగా హామీ ఇస్తున్నాం" అని తెలిపారు.

ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, "బీసీలు పల్లకీ మోసే బోయీలు కాదు, పల్లకీలో కూర్చునే నాయకులని నమ్మిన పార్టీ తెలుగుదేశం. బీసీల పేరు జపించడమే కాదు, వారికి అధికారంతో పాటు గౌరవం కట్టబెట్టిన పార్టీ టీడీపీ" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి ఉత్తరాంధ్రలో కింజరాపు, గౌతు, అయ్యన్నపాత్రుడు వంటి ఎన్నో బీసీ కుటుంబాలకు రాజకీయ సుస్థిరత కల్పించిందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఆయిల్ ఫేడ్ చైర్మన్ గండి బాబుజీ, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్యేలు గోండు శంకర్, మామిడి గోవిందరావు, ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీవీజీ కుమార్, మల్ల సురేంద్ర తదితరులు ప్రసంగించారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో సభ ఉత్సాహభరితంగా సాగింది.

జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు

మొదటిపేజీ తరువాయి

గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది.

ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి.మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.ా'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలు:

సెప్టెంబర్ 11: ఫొటో సహిత ఓటర్ల జాబితాల ప్రదర్శన
సెప్టెంబర్ 14: పోలింగ్ కేంద్రాల ముసాయిదా (ణతీఖ్) జాబితా రూపకల్పన
సెప్టెంబర్ 15: పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అధికారిక ప్రచురణ
సెప్టెంబర్ 15, 16: పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, మార్పులు–చేర్పుల వినతుల స్వీకరణ
సెప్టెంబర్ 16: రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారుల సమన్వయ సమావేశం
సెప్టెంబర్ 18: పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్ల ఆమోదం
సెప్టెంబర్ 19: ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ.

కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి

పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు.

వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.

తెలంగాణ పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

హైదరాబాద్ సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. 2వ వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) నివేదికను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ మేరకు రెండో పీఆర్సీ ఛైర్మన్ ఎన్. శివశంకర్‌కు లేఖ రాశారు.గతంలో నియమించిన రెండో వేతన సవరణ కమిషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పీఆర్సీ అమలుపై ఉద్యోగ సంఘాల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. బకాయి ఉన్న డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశాలపై ఉద్యోగులు ఆందోళన బాట పట్టడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పీఆర్సీ కమిషన్ వేగంగా నివేదిక సమర్పిస్తే.. దాని ఆధారంగా ఉద్యోగుల వేతన సవరణపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.కమిషన్ నివేదిక అందిన తర్వాత ఫిట్‌మెంట్, వేతన సవరణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో పీఆర్సీ ప్రక్రియపై ఉద్యోగుల్లో మరోసారి ఆశలు నెలకొన్నాయి.

నేడు 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు

అమరావతి సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్): 10, 11వ తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్లతో పాటు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాధిపతులు పాల్గొననున్నారు. 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల నివేదికతోనే మొదటి రోజు సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆర్థిక వృద్ధి, సంక్షేమం, మానవాభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, శాంతిభద్రతలు లాంటి కీలక విభాగాల వారీగా సమీక్షించనున్నారు. అలాగే ప్రభుత్వ సేవలు, వివిధ పథకాల అమలు వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. రెండు రోజులు... 19 అంశాలుమొదటి రోజున జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర విజన్‌కు జిల్లాస్థాయి రోడ్‌మ్యాప్‌లపై సమీక్షిస్తారు. అదే విధంగా సూపర్ సిక్స్ పథకాలు, తాగునీరు, గృహనిర్మాణం, ఆరోగ్యం, విద్యా రంగంలో పురోగతి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్ సదస్సులో పలువురు కలెక్టర్లు ప్రదర్శిస్తారు. ఇక రెండో రోజు సదస్సులో ఇ–గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ఆర్టీజీఎస్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లాల వారీ ర్యాంకింగ్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, నైపుణ్యాభివృద్ధి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం, శాంతిభద్రతలపై సమీక్షించి... అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.

'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్

53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు

జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ

ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్



తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని ఆరోపించారు. ఆ కేసులో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారని ఆయన పేర్కొన్నారు. ఆ చీకటి రోజులకు గుర్తుగా, నాటి నిర్బంధాన్ని నిరసిస్తూ 53 కొవ్వొత్తులు వెలిగించినట్లు లోకేశ్ వివరించారు.నాటి సంఘటన ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని, అయితే చివరికి నిజమే గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో టీ

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

"నిజం గెలిచింది" 53 కొవ్వొత్తులు వెలిగించిన టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నిజం గెలిచింది" కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 53 కొవ్వొత్తులను వెలిగించి "నిజం గెలిచింది" అని చాటి చెప్పారు.చంద్రబాబు నాయుడు పై జరిగిన అన్యాయానికి ప్రజా తీర్పుతో సమాధానం లభించిందని, చివరకు నిజమే గెలిచిందని నాయకులు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు కలిసి 53 కొవ్వొత్తులు వెలిగించి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతో ఇబ్బందులకు గురిచేసినా, ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఎవరూ దెబ్బతీయలేకపోయారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతోందని తెలిపారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సత్యం, ధర్మం, న్యాయం చివరకు గెలుస్తాయి. చంద్రబాబు నాయుడు విషయంలో అదే నిజమైంది. అందుకే ప్రతి గ్రామంలో 'నిజం గెలిచింది' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం" భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఇంటింటి చెత్త సేకరణే లక్ష్యం

ఈ-ఆటోలతో పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పక్కాగా అమలు చేయాలి -నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)

నగరంలోని 137 సచివాలయాల పరిధిలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణే లక్ష్యంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన విద్యుత్ ఆటోలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పారిశుద్ధ్య పర్యవేక్షక యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఈ-ఆటోలు కేటాయించిన పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ-ఆటోలకు కేటాయించిన మైక్రో పాకెట్ల పరిధిలో ప్రతి ఇంటి నుంచి చెత్తను 100 శాతం సేకరించేలా సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి వాహనం తనకు కేటాయించిన ప్రాంతంలో పూర్తిస్థాయిలో తిరిగేలా పిన్ పాయింట్ ప్రోగ్రామ్‌ను పక్కాగా రూపొందించుకోవాలని ఆదేశించారు.

ఈ-ఆటో డ్రైవర్ సెలవులో ఉన్నా, వాహనం మరమ్మతులకు గురైనా చెత్త సేకరణకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాహనాల వినియోగం, రోజువారీ చెత్త సేకరణ, కేటాయించిన మైక్రో పాకెట్లలో ఇంటింటి చెత్త సేకరణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.నగరంలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేలా సచివాలయ కార్యదర్శులు, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ-ఆటోల ద్వారా చెత్త సేకరణ వ్యవస్థను మరింత పటిష్టం చేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.సమీక్ష సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, వాహనాల ఇన్‌చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి కేసీ కెనాల్‌లో జలకళ రావాలి

భక్తిశ్రద్ధలతో వరుణ యాగం నిర్వహించిన శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రానున్న గణేష్ మహోత్సవాల సందర్భంగా కర్నూలు నగరంలోని వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్‌లో నీరు పుష్కలంగా ప్రవహించి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తూ శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పర్జన్య సహిత వరుణ యాగం నిర్వహించారు.

కర్నూలు నగరం నడిబొడ్డున ఉన్న వినాయక ఘాట్ మీదుగా ప్రవహించే కేసీ కెనాల్‌లో ఏళ్లుగా గణేష్ విగ్రహాల నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కెనాల్‌కు సుంకేసుల బ్యారేజీ నుంచి నీరు అందాల్సి ఉండగా, ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గిపోయింది. దీంతో నిమజ్జన కార్యక్రమాల కోసం ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది.

గతంలో కూడా ఇలాంటి వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సందర్భాల్లో వరుణ యాగాలు నిర్వహించిన అనంతరం వర్షాలు కురిసి కేసీ కెనాల్‌లో జలాలు సమృద్ధిగా ప్రవహించిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఈ ఏడాది కూడా యాగాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 22 నాటికి విస్తారంగా వర్షాలు కురిసి వినాయక ఘాట్ వద్ద నీరు సమృద్ధిగా లభించాలని వారు ఆకాంక్షించారు.

యాగంలో భాగంగా వరుణ దేవతకు పూజ, ఆవాహన, వరుణ జపాలు, విరాటపర్వ పారాయణం, ఋష్యశృంగ పూజ, వరుణ హోమం, పూర్ణాహుతి, శ్రీ ఋష్యశృంగ మహర్షికి పాయస అభిషేకం, రుద్రాభిషేకం, జలాధివాస వరుణ మంత్ర జపం, మహా వరుణ యాగం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు.

అనంతరం శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి లిలిశ్రీ పరాభవ నామ సంవత్సర సావనీర్ (పుస్తకం) ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, శ్రీమతి విజయ మనోహరి, విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రమణ, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ మోక్షేశ్వరుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి నాగఫణి శాస్త్రి, సంఘటన కార్యదర్శి మామిళ్లపల్లి రాజేష్, జిల్లా ప్రచార కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్, నగర అధ్యక్షులు సారాయి రంగస్వామి, నగర కార్యదర్శి గిరిరాజ వర్మ తదితరులు పాల్గొన్నారు.

అలాగే గూడా సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శులు గంజి శివరాం, సందడి మహేశ్వర్, కోశాధికారి కాళంగిరి విజయుడు, ఈపూరి నాగరాజు, సందడి సుధాకర్, విజయానంద్, నగర ప్రచార కార్యదర్శి విశ్వనాథ్, కాశీ విశ్వనాథ్, కృష్ణ సింగ్, పరశురాముని రామకృష్ణతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంవోయూలు చేసుకున్న పరిశ్రమలకు భూములు, మౌలిక వసతులు కల్పించాలి

అక్టోబర్ 23న అనంతపురంలో రీజినల్ పార్టనర్‌షిప్ సమ్మిట్ -పెండింగ్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు: సీఎస్ జి. సాయి ప్రసాద్





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)

ఎంవోయూలు చేసుకున్న పరిశ్రమలు త్వరితగతిన ఏర్పాటు అయ్యేలా అవసరమైన భూములు, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంవోయూలు చేసుకుని పెండింగ్‌లో ఉన్న పరిశ్రమలను త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీజినల్ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 23న అనంతపురంలో అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి రీజినల్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమ్మిట్‌లో ఆయా జిల్లాలకు చెందిన ఎంఎస్ఎంఈ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీజినల్ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు పూర్తయిన అనంతరం నవంబర్‌లో రాష్ట్ర స్థాయి పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు.

నంద్యాల నుంచి తిరుపతి,విశాఖపట్నం వైపు వెళ్ళు ప్రయాణికులకు శుభ వార్త.

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళ్ళు రైలు ప్రయాణికులకు, విశాఖపట్నం వైపు వెళ్ళే ప్రయాణికులకు దక్షిణ కోస్తా రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. ఇక నుండి ప్రతి గురువారం, ఆదివారం తిరుపతి నుండి విశాఖపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు నెం: 08509 తిరుపతిలో ఉదయ. 9:50 గంటలకు బయలుదేరి, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:40 గంటలకు నంద్యాల చేరుకుని, మార్కాపురం, గుంటూరు, విజయవాడ మీదుగా మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని. రైలు నెం: 08510 ప్రతి సోమవారం, శుక్రవారం రాత్రి 7:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, ప్రతి మంగళవారం, శనివారం ఉదయం 7:25 గంటలకు నంద్యాల చేరుకుని, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:45 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. .ఈ రైలు ట్రైన్ అన్ డిమాండ్ తో 22 సర్వీసులు నవంబర్ నెల వరకు ఇటు తిరుపతి, విశాఖపట్నంకు నంద్యాల జిల్లా వాసులు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

బ్రాహ్మణ వృద్ధులకు పెన్షన్లు ఇవ్వాలి

బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు కె. పి. వి. సుబ్బారావు



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు అందించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావుకోరారు రాష్ట్రంలో బ్రాహ్మణ వృద్ధులకుబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల .ను అందించాలనిబ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి. వి. సుబ్బారావు ఒక పత్రికా ప్రకటన లో కోరారు ఆయన బుధవారం ఆళ్లగడ్డ లో మీడియాప్రతినిధులతోమాట్లాడుతూ,గతంలో తెలుగు దేశంప్రభుత్వముఅధికారంలోకి వచ్చిన తరువాత బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లను ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని, అలాగే ఈ సారి కూడా బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కార్పొరేషన్ ద్వారానే వృద్ధాప్య పెన్షన్లను బ్రహ్మణులకు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడును,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కోరారు.ం

వైసీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

ఈరోజు బనగానపల్లె పట్టణంలోని +వూా ఫంక్షన్ హాల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్సీపీ కార్యకర్తల విసృత సమావేశం కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, ఈ కార్యక్రమం లోవైస్సార్సీపీ కార్యకర్తలు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగురాలైన బాలికపై అత్యాచార యత్నం

యువకుడికి దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

పోలీసుల అదుపులో యువకుడు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లో మానసిక వికలాంగురలైన బాలికపై ఒక యువకుడు అత్యాచార యత్నం చేశాడు 14 సంవత్సరాల మైనర్ బాలికను యువకుడు దగ్గరలోని ముళ్లపోదల్లోకి తీసుకొని వెళ్లి అత్యాచార యత్నం చేయబోగా బాలిక కేకలు వేసింది ఆ కేకలు విన్న స్థానికులు పరుగేత్తుకొని వెళ్లి చూడగా యువకుడు అత్యాచార యత్నం చేస్తునండటం చూసి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారు.

చంద్రబాబు అరెస్ట్ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి!

2023 సెప్టెంబర్ 9 జరిగిన సంఘటన మర్చిపోలేను

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

2023 సెప్టెంబర్ 9.వ తేదీ మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసిన రోజు జరిగిన సంగతులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గుర్తు చేస్తూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ జరిగిన పరిణామాలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని . అప్పటి వైసీపీ ప్రభుత్వం మా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచింది. రాజకీయ కక్షతో జరిగిన ఈ అరెస్టును మేము తీవ్రంగా వ్యతిరేకించాం. ప్రజాస్వామ్య పద్ధతిలో మా నిరసనను తెలియజేస్తూ, చంద్రబాబు కు అండగా నిలుస్తూ పోరాటంలో పాల్గొన్నాను.చంద్రబాబు ను జైల్లో పెట్టినంత మాత్రాన ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఎవరూ పోగొట్టలేరు. ఆ 53 రోజులు మాకు ఎంతో బాధ కలిగించినా.. అదే సమయంలో మాలో పోరాట పటిమను పెంచాయి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మా నాయకుడి కోసం, ప్రజాస్వామ్యం కోసం, న్యాయం కోసం పోరాడాలని నిర్ణయించుకున్నాం. అధికారం అడ్డుపెట్టుకుని కక్ష సాధింపులకు పాల్పడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు.ఈ రోజు మూడేళ్లు గడిచాయి. కాలం సమాధానం చెప్పింది.. ప్రజలు తీర్పు చెప్పారు. చంద్రబాబు ను జైలుకు పంపిన వారు రాజకీయంగా కనుమరుగయ్యారు. కానీ ప్రజల కోసం నిలబడిన చంద్రబాబు ను ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించారు. అక్రమ అరెస్టులు ఒక నాయకుడిని ఓడించలేవు.. ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడిని ఏ జైలు గోడలూ ఆపలేవు.ఆ చీకటి రోజుల్లో చంద్రబాబు కు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికీ నా హృదయపూర్వక అభివాదాలు. న్యాయం కోసం మేము చేసిన పోరాటం వృథా కాలేదు. ప్రజలే గెలిచారు.. ప్రజాస్వామ్యమే గెలిచింది.. చంద్రబాబు నాయకత్వమే గెలిచింది అంటూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆ రోజు జరిగిన సంఘటనను గుర్తు చేశారు.

చిప్పగిరి సచివాలయంలో కొత్త పింఛన్ల నమోదు ప్రక్రియ పరిశీలించిన ఎంపీడీవో





చిప్పగిరి, సెప్టెంబర్, 9, (రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి స్థానిక సచివాలయంలో బుధవారం ఎంపీడీవో అల్లా బకాష్ కొత్త పింఛన్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు ఎంపీడీవో మాట్లాడుతూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు ,చిప్పగిరి సచివాలయ ఎక్కువ నమోదు దారులు ప్రక్రియకు కు రావడం వలన సిబ్బందిని ఇద్దరిని పెట్టాలని సూచించారు,అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందుతుందని పేర్కొన్నారు, గడువు లోపల సచివాలయ దరఖాస్తులు నమోదు ప్రక్రియ పూర్తి కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ, పంచాయతీ సెక్రెటరీ జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన

మానసిక సమస్యలను గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించాలి

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)



ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్. చైతన్య కుమార్ సూచించారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు అర్బన్ సీడీపీవో కార్యాలయంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కుమార్ మాట్లాడుతూ మానసిక సమస్యలు, ఆత్మహత్య ఆలోచనల గురించి బాధితులు స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. మానసిక సమస్యలపై ఉన్న సామాజిక భయాలను, అపోహలను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. డిప్రెషన్ లేదా తీవ్ర ఒత్తిడితో బాధపడుతున్న వారిని తొలిదశలోనే గుర్తించి, వారికి సకాలంలో కౌన్సెలింగ్, అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని సూచించారు.ఎవరైనా తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నా లేదా ఆత్మహత్య ఆలోచనలు కలుగుతున్నా వెంటనే స్థానిక వైద్య నిపుణులను సంప్రదించాలని తెలిపారు. అలాగే మానసిక ఆరోగ్య సహాయం కోసం 14416 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో అధికారి అనురాధ, వన్‌స్టాప్ సెంటర్ కర్నూలు సిబ్బంది వి. జ్యోత్స్న (కేస్ వర్కర్), పి. రేష్మ (పారా మెడికల్), సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ స్థానిక ఎన్నికల అవగాహనా సదస్సు

పాల్గొన్న కోఆర్డినేషన్ సభ్యురాలు మైలేరి. సురేఖ



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్



జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్యక్రమం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌లో జరిగిందని ఆళ్లగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త మైలేరి మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఏ. పి. గ్రీన్ అథారిటీ, చైర్మన్ నాగబాబు, రాష్ట్ర పౌర సరఫరాశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్రంలోనిఅన్నిపార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేషన్ సభ్యులు, నంద్యాల జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ యనమల భాస్కర్, కోఆర్డినేషన్ టీమ్ సభ్యులు పసుపులేటి సంజీవ, మైలేరి సురేఖ, రాచమడుగు సుందర్, సపోర్ట్ టీమ్ సభ్యులు హాజరయ్యారని



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధి విధానాలపై ఈ సమావేశంలో చర్చించారని

అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై చర్చ జరిగిందని. స్థానిక సంస్థల ఎన్నికలకి పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో మరింత సన్నద్ధం చేయడంపై చర్చించారని మైలేరి మల్లయ్య తెలిపారు.

నంద్యాలలో ఘనంగా హజ్రత్ ఖ్వాజా సయ్యద్ 752వ ఉరుసు మహోత్సవం.



నంద్యాల సెప్టెంబరు 09 (రిపబ్లిక్ న్యూస్)

నంద్యాల పట్టణంలో హజ్రత్ ఖ్వాజా సయ్యద్ 752వ ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉరుసు మేళాలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కౌన్సిల్ సభ్యులు దేశం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా వైసీపీ సెక్రటరీ శివనాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కలం భాష ,శాదిక్ భాష, జాకీర్ హుస్సేన్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, పద్మశ్రీ సుబ్బరాయుడు, మరియు దర్గా పెద్దలు తదితరులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా సాగిన ఈ ఉత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని నాయకులు పేర్కొన్నారు..

గిరిజనులకు అన్యాయం జరిగితే చర్యలు

సంక్షేమ పథకాల అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన -ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప

అనంతపురం ప్రతినిధి, సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):





గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో చేరేలా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతున్నామని ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప తెలిపారు. గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం అనంతపురంలోని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

శ్రీసత్యసాయి జిల్లాలోని పలు గిరిజన గ్రామాలు, తండాల్లో పర్యటించినట్లు వెంకటప్ప తెలిపారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని చెప్పారు. అధికారుల ద్వారా సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనే అంశాలను నేరుగా తెలుసుకునేందుకు గ్రామాలు, తండాల్లో పర్యటనలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నతస్థానాల్లో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోందని వెంకటప్ప తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు సక్రమంగా వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గిరిజనులకు హక్కులు, సంక్షేమ పథకాల విషయంలో ఎక్కడైనా అన్యాయం జరిగితే కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఫిర్యాదులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల సమస్యలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు కమిషన్ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.

పామిడి మండలం పాల్యం తండాలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను నేరుగా తెలుసుకోనున్నట్లు వెంకటప్ప వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల పరిస్థితిపై వివరాలు సేకరిస్తామని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో గిరిజనుల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా సమీక్షించనున్నట్లు చెప్పారు.ఎస్టీ కమిషన్ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా పలు సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన చోట నీటి వనరులు, పైప్‌లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యలు కూడా ఉన్నాయని బుచ్చిరెడ్డి తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారంలో చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి ప్రతి గిరిజన గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని బుచ్చిరెడ్డి సూచించారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు గిరిజన ప్రాంతాల్లో మెరుగుపడాలని అన్నారు.

అలాగే గిరిజనులకు స్మశానవాటికల సమస్య కూడా ఉందని తెలిపారు. కొన్ని గ్రామాలు, తండాల్లో అంత్యక్రియలకు అనువైన స్థలాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రతి గిరిజన గ్రామానికి అవసరమైన స్మశానవాటిక సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న నీటి, భూ, స్మశానవాటిక తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బుచ్చిరెడ్డి తెలిపారు. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎస్టీ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని వెంకటప్ప, బుచ్చిరెడ్డి స్పష్టం చేశారు.

చంద్రబాబు అరెస్టులో నిజం గెలిచింది

గుత్తి ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)



టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో చివరకు నిజం గెలిచిందని రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్, వెంకట శివుడు యాదవ్ అన్నారు. గుత్తి పట్టణంలో నిర్వహించిన 'చంద్రబాబు అక్రమ అరెస్టులో నిజం గెలిచింది' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.చంద్రబాబు నాయుడు ఐదు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అరెస్టు చేసి 53 రోజులపాటు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉంచారని పేర్కొన్నారు. జైలులో ఉన్న సమయంలోనూ ఆయన ధైర్యంగా న్యాయపోరాటం కొనసాగించారని అన్నారు.

చంద్రబాబు విడుదలైన సమయంలో రాజమహేంద్రవరం నుంచి ఆయన స్వగృహం వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారని తెలిపారు. ఆ జనసందోహం చంద్రబాబుపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు.

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల అభిమానం, కార్యకర్తల మద్దతును ఎవరూ అడ్డుకోలేరని వెంకట శివుడు యాదవ్ అన్నారు. నిజాన్ని ఎంతకాలం అణచివేసినా చివరకు నిజమే గెలుస్తుందని, ప్రజలే తుది తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బద్రి వలి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్, క్లస్టర్ ఇన్‌చార్జి హెచ్.ఎం. రసూల్, గుత్తి మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ సర్పంచ్ సుంకన్న, నరేంద్ర చౌదరి, ఎస్.ఎం. బాషా, వాల్మీకి వేణు, నిజాం, దేవేంద్ర, రామకృష్ణ, మద్దిలేటి, సుధాకర్ నాయుడు, కోనంకి కృష్ణ, సత్య, జయన్న, పెద్దొడి శివుడు, రామాంజి ఆచారి, చాంద్ బాషా, కొత్తపేట రాము, పూల రమణ, కృష్ణ గోపాల్, వాల్మీకి రాము, రామాంజనేయులు, మునేష్, అధిశేషు, సుకుర్, అబ్దుల్, ఖాజా, జప్పు, ఆధార్ ఖాన్, సాదిక్, పవన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు

నిలువునా నిధుల దోపిడీ

ఆపరేషన్ పేరుతో భారీగా నిధుల దుర్వినియోగం

శునకాల ఆపరేషన్లలో అధికారుల మాయాజాలం

ఫైళ్లు.. సంతకాలు లేకుండానే ప్రక్రియ పూర్తి

ఐదు వేల ఆపరేషన్లు జరిగాయంటూ అజమాయిషీ

ఎన్జీవో ప్రతినిధి లేకుండానే నిర్వహణ

రూ.60 లక్షల ఖర్చుపై అనేక అనుమానాలు

ఆపరేషన్ల ముసుగులో నయా దందా



రిపబ్లిక్ ప్రత్యేక కథనం ఉమ్మడి అనంతపురం జిల్లా

శునకాల ఆపరేషన్ల పేరుతో నిధులను నిలువునా దోపిడీ చేశారని డిస్కవర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం ఆరోగ్య అధికారి చాంబర్ లో డిస్కవర్ అనిల్ కుమార్ నేల మీద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శునకాల నియంత్రణ పేరుతో నగరపాలక సంస్థలో చేపట్టిన ఆపరేషన్ల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వీధి శునకాల నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించడం సాధారణ ప్రక్రియే అయినప్పటికీ.. ఫైళ్లు, సంతకాలు, ఆపరేషన్ల పై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వేలాది శునకాలకు ఆపరేషన్లు జరిగాయని లెక్కలు చెబుతుంటే.. అందుకు సంబంధించిన రికార్డులు అధికారులు అధికారికంగా చూపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై బుధవారం మధ్యాహ్నం అనంతపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఆరోగ్య అధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి ఛాంబర్‌లో ఆయన అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా ఫైళ్లలో పూర్తి వివరాలు లేకపోవడం, సంబంధిత అధికారుల సంతకాలు కనిపించకపోవడం, అయినప్పటికీ ఆపరేషన్లు నిర్వహించినట్లు లెక్కలు చూపడంపై అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత కార్యాలయంలో శునకాల ఆపరేషన్ సంబంధించిన ఫైళ్లు కనిపించకపోవడం పై అనిల్ కుమార్ ప్రశ్నించారు. దీంతో అధికారులు దిక్కు తోచక తలలు పట్టుకున్నారు.

ఐదు వేల ఆపరేషన్ల లెక్కలు చూపడం హాస్యాస్పదం

ఒక కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు సంబంధిత అధికారుల పరిశీలనకు సంబంధించిన అనుమతులు వంటి అంశాలు ఫైళ్లలో నమోదవ్వాలి. అయితే శునకాల ఆపరేషన్లకు సంబంధించిన ఫైళ్ల విషయంలోనే స్పష్టత లేకపోవడంపై డిస్కవర్ అనిల్‌కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అందులో భాగంగా మున్సిపల్ ఆరోగ్య అధికారి కనుసన్నల్లోనే పూర్తి ప్రక్రియ లేకుండా ఆపరేషన్లు జరిగితే.. వాటికి బాధ్యత ఎవరన్నది తేలాల్సి ఉందన్నారు.అయితే ఐదు వేల శునకాలకు ఆపరేషన్లు నిర్వహించినట్లు లెక్కలు చెబుతున్నారని,ఇంత పెద్ద సంఖ్యలో ఆపరేషన్లు జరిగితే ఒక్కో శునకానికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో ఉండాల్సిందేనన్నారు. ఎన్ని శునకాలకు రోజుకు ఆపరేషన్లు జరిగాయి,ఆపరేషన్ అనంతరం వాటిని ఎక్కడికి తరలించారనే వివరాలు నమోదు చేసి ఉండాలన్నారు. ఆపరేషన్ల సంఖ్యను నిర్ధారించే రిజిస్టర్లు, వైద్య రికార్డులు, సిబ్బంది వివరాలు, ఫొటోలు, రోజువారీ లెక్కలు, ఇతర సంబంధిత పత్రాలు లేకుండానే ఐదు వేల ఆపరేషన్ల లెక్కలు చూపడం హాస్యాస్పదం అన్నారు.

పొంతన లేని సమాధానాలతో దృష్టి మళ్లించే ప్రయత్నం

శునకాల నియంత్రణలలో సంబంధిత సంస్థల పర్యవేక్షణకు ప్రాధాన్యం ఉంటుంది. అయితే ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధి లేకుండానే ప్రక్రియ సాగించడం పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్జీవోకు అధికారికంగా బాధ్యతకు అప్పగించి పూర్తయినట్లు ఎవరు ధ్రువీకరించారు అనే అంశాలు స్పష్టంగా తెలియాల్సి ఉందన్నారు.

డిస్కవర్ అనిల్‌కుమార్ ప్రశ్నలకు ఎంహెచ్ఓ రాజా రవీంద్రనాథ్ చౌదరి సమాధానాలు ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే అధికారులు ఇచ్చిన వివరణల్లో స్పష్టత లేదని, పొంతన లేని సమాధానాలతో దృష్టి మళ్లించే ప్రయత్నం జరిగిందని అనిల్‌కుమార్ తప్పు పట్టారు.తుది నిర్ణయానికి రావాలంటే సంబంధిత ఫైళ్లు,బిల్లులు, చెల్లింపుల వివరాలను పరిశీలించాల్సి ఉంటుందని, రికార్డుల ఆధారంగానే పక్కా లెక్క తేలాల్సి ఉందన్నారు.

ఆడిట్, సంబంధిత రికార్డుల పరిశీలన అవసరం



శునకాల ఆపరేషన్ల కోసం సుమారు రూ. 60 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అధికారికంగా లెక్కలు తేలాల్సి ఉంది. సంబంధిత అంశాలకు సంబంధించి ఆపరేషన్ల బిల్లులు రికార్డులను పరిశీలిస్తే ఆ మొత్తం ప్రజాధనం దుర్వినియోగంపై స్పష్టత రానుంది. దాదాపు రూ. 58. 69 లక్షల మేర అవకతవకలు జరిగాయని అయితే ఈ మొత్తం అవకతవకలకు గురైందని నిర్ధారించడానికి అధికారిక విచారణ, ఆడిట్, సంబంధిత రికార్డుల పరిశీలన అవసరం ఉందన్నారు.శునకాల ఆపరేషన్ల పేరుతో నిధుల దుర్వినియోగం చేశారనే అనుమానాలు వ్యక్త పరిచారు. ఇందుకోసం సంబంధిత ఫైళ్లను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఆపరేషన్ల సంఖ్యను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి, ఖర్చులపై ఆడిట్ నిర్వహించి, బాధ్యులపై సమగ్ర విచారణ జరపాలని డిస్కవర్ అనిల్ కుమార్ కోరారు.కమిటీ లో ఉన్న ఎన్జీవో ప్రతినిధి సంతకం ఏడు ఫైల్స్ కు గాను కేవలం ఒక్క ఫైల్ లో ఉండటం మిగతా వాటిలో కమిటీ లో లేని వారి సంతకాలతో ఎలా నాలుగు బిల్లులు గత ఇంచార్జ్ ఎం హెచ్ ఓ (ఏసీబీ చిక్కి జైలుకు వెళ్ళినాడు)ఎలా ముందుకు తీసుకు వెళ్ళారు అన్నది ప్రశ్నార్థకంగా మిగిలిందన్నారు.

పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ





రైల్వే కోడూరు సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్.రైల్వేకోడూరు మండలం వి.వి. కండ్రికకు చెందిన వీరబోయిన బాన్విక విష్ణుశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, ఉషారాణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఎం. రాచపల్లి ఎస్సీ కాలనీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడి పాఠశాలకు బిందెతో పాటు స్వీట్లు అందజేశారు.పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది, స్థానికులు పేర్కొన్నారు.విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఎంతో ఆనందంగా ఉందని బాన్విక విష్ణుశ్రీ తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, ఉషారాణి తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేణిగుంటలో ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ నూతన శాఖను ఘనంగా ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి....

రేణిగుంట సెప్టెంబర్ :9(రిపబ్లిక్ న్యూస్)



తిరుపతి కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను బుధవారం ఉదయం రేణిగుంటలో అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిలతో పాటు వివిధ రంగాల నాయకులు, రేణిగుంట మండల నేతలు పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేశారు.రేణిగుంట మండల పరిధిలోనే దాదాపు 6,500 మందికి పైగా బ్యాంకు సభ్యులు ఉన్నందున, వారి సేవార్థం ఈ కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు చిన్న చిన్న బ్యాంకింగ్ పనుల కోసం కూడా తిరుపతికి వెళ్లాల్సి వచ్చేదని, ఈ నూతన శాఖ అందుబాటులోకి రావడంతో స్థానిక సభ్యులకు సమయం, ప్రయాణ భారం తగ్గి ఎంతో ఊరట లభించనుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ యాజమాన్యం మాట్లాడుతూ.. రేణిగుంట శాఖ ద్వారా ఖాతాదారులకు మరింత వేగవంతమైన, మెరుగైన సేవలందిస్తామని స్పష్టం చేశారు. స్థానిక వ్యాపారులు, వినియోగదారులకు రుణ సదుపాయాలు కల్పిస్తూ ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడేలా పలు నూతన పథకాలను, అభివృద్ధి పనులను త్వరలోనే వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు.

సర్ నోటీసులను పట్టించుకోని ఓటర్లు

- మండలంలో4267 నోటీసులకు స్పందన కరువు

రాయికల్ మండలం సెప్టెంబర్09(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో సర్ నోటీసులకు ఓటర్లు స్పందించడం లేదు నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు కాకపోతే ఓటర్ జాబితా నుంచి పేరు తీసివేసే అవకాశం ఉంది, రాయికల్ మండల వ్యాప్తంగా 52695 మంది ఓటర్లు ఉండగా మునిసిపల్ పరిధిలో 3381, మండలంలోని గ్రామాలలో 9937 నోటీసులు రాగా మొత్తంగా 13318 ఓటర్లకు నోటీసులు వచ్చాయి, ఇందులో నో మ్యాపింగ్ 2115, అనుమలీస్ 11203 గా ఉన్నాయి, ఇప్పటివరకు 9051 మంది కావలసి ఉందని రెవెన్యూ అధికారులు తెలిపారు, విచారణకు రాణి 4267 మంది ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరు అయ్యే విధంగా బిఎల్వోలు క్షేత్రస్థాయి పర్యటించి అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు సమీక్ష...

రేణిగుంట సెప్టెంబర్ :9(రిపబ్లిక్ న్యూస్)



వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై రేణిగుంట సీఐ జయచంద్ర , ఎంపీడీవో రవిచంద్ర, అధికారులు,నిమర్జన కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్నాసంపల్లి, కరకంబాడి, వెంకటాపురం చెరువుల్లో ప్రతిమల నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలపై చర్చించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు, భద్రతా ప్రమాణాలు, క్రేన్ల ఏర్పాటు మరియు ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు, పంచాయతీ సిబ్బందికి సహకరించి నిమజ్జన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అంబేద్కర్ నగర్లో బిజీ బిజీగా సర్ ప్రోగ్రాం.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్.



రైల్వే కోడూరు టౌన్ సమీపాన గల అంబేద్కర్ నగర్లో సర్ ప్రోగ్రాం చివరి దశకు చేరుకున్నందుకు అధికారులు బిజీబిజీగా కార్యక్రమాన్ని నిర్వ పెంచారు, మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది,నియోజకవర్గం లో సర్ కార్యక్రమం 2002 తరువాత 2026 సంవత్సరమునఈ సర్(స్పెషల్, ఇంటెసివ్, రివిజన్) కార్యక్రమం జరుగుతన్నది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పూలేల రమేష్ బాబు పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోడూరు నియోజకవర్గం లో రెండు లక్షల ఆరువేల 54 ఓట్లు ఉండెవని,ఈ కార్యక్రమం చేపట్టిన తర్వాత ఇప్పటికీ ఒక్క లక్ష 80 వేల 17 ఓట్లు మాత్రమే గుర్తించగలిగారు, అయితే ఇంకా గుర్తించవలసిన చాలా ఉన్నాయి అందులో భాగంగా కోడూరు టౌన్ లో 74 పోలింగ్ బూతులు ఉండగా అందులో 68023 ఓట్లు ఉన్నాయి,సెప్టెంబర్ 9వ తారీఖున అంబేద్కర్ నగర్ సమీపంలోని 113 బూత్ కు సంబంధించి ఓట్లవిషయంలో అభ్యంతరాలు ఉన్న వారిని, ఆహ్వానించి విచారణ చేసి తిరిగి వారికి ఓటు హక్కు కలిగించడానికి సెప్టెంబరు 9 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎమ్మార్వో ఆధ్వర్యంలో సర్ మీటింగ్ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఏపీజీ అండ్ బిసి స్టేట్ డైరెక్టర్ మరియు కోడూరు సివిల్ కోర్టు వైస్ ప్రెసిడెంట్ పులెల రమేష్ బాబు, టి జి.రమణ, డిపిటి రెడ్డి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు ,వీఆర్వో మరియు బి.ఎల్.ఓ, లక్ష్మీనారాయణ ఓటర్ల పరిశీలన కార్యక్రమం జరిగించారు గతంలో 113 వార్డులో 622 ఉండగా చనిపోయిన వారు 41 మంది ఇంకా వెరిఫికేషన్ కు రానటువంటివారు 65 మంది గా గుర్తించారు ఇప్పటికీ పూర్తయినటువంటివి 521 ఓట్లు అని వారు పరిశీలన చేశారు అని పులెల రమేష్ బాబు తెలిపారు .

ఆహార వైవిధ్యంతోనే సంపూర్ణ పోషణ

ప్రాజెక్టు సీడీపీఓ ఉమాశంకరమ్మ

అనంతపురం సంక్షేమం, సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):



ఆహార వైవిధ్యంతోనే సంపూర్ణ పోషణ లభిస్తుందని ప్రాజెక్టు సీడీపీఓ ఉమాశంకరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, రోజువారీ ఆహారంలో వివిధ రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ పోషణ సాధ్యమవుతుందని ప్రాజెక్టు సీడీపీఓ ఉమాశంకరమ్మ తెలిపారు. అనంతపురం రూరల్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగో సెక్టార్ కేకే కాలనీలో బుధవారం పోషణమా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఉమాశంకరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆహార వైవిధ్యం, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం నెలరోజుల పాటు ప్రింట్ మీడియా, సోషల్ మీడియా, టీవీ ప్రకటనలు, రేడియో మాధ్యమాల ప్రచారం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉండే ఆహార పదార్థాలతో పోషక విలువలు కలిగిన వంటకాలను తయారు చేసుకోవడంపై ప్రజలకు వివరించాలని తెలిపారు.

టీహెచ్ఆర్ వంటకాలు, హెచ్సీఎంఎస్ ద్వారా స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసే ప్రాంతీయ వంటకాల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఒకే రకమైన ఆహారానికి పరిమితం కాకుండా పప్పులు, ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర పోషక పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. కుటుంబ స్థాయిలోనే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడం ద్వారా చిన్నారుల్లో పోషకాహార లోపాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జీ. నాగరత్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి సంకెళ్లు వేసి రాక్షసానందం పొందారు

చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు
అనంతపురంలో కాగడాల ప్రదర్శన
కడిగిన ముత్యం చంద్రబాబు
ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
అరెస్టుతో పతనాన్ని తెచ్చుకున్న జగన్
ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం సంక్షేమం, సెప్టెంబరు 09,(రిపబ్లిక్ న్యూస్):

మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం నగరంలో " నిజం గెలిచింది " పేరుతో టీడీపీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద ప్రారంభమైన ప్రదర్శన సప్తగిరి సర్కిల్ వరకు సాగింది. "నిజం గెలిచింది " అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమానికి సామాన్య ప్రజలు సైతం హాజరై టీడీపీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 2023 సెప్టెంబరు 9వ తేదీ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందన్నారు. రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నాయకుడిగా చంద్రబాబుకు పేరుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు. అలాంటి నాయకుడిని అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారని తెలిపారు. 73 ఏళ్ల వయసున్న చంద్రబాబును కనీస నోటీసులు, ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని పేర్కొన్నారు. నాటి వైసీపీ పాలనలో అధికార వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించి చంద్రబాబుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేసినా ఆయన ఎక్కడా కుంగిపోకుండా ధైర్యంగా న్యాయపరమైన పోరాటాన్ని ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే అన్నారు. అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా నిరసనలకు తరలివచ్చారని తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలతో పాటు విదేశాల్లోని ప్రవాసాంధ్రులు సైతం చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు చేపట్టారని పేర్కొన్నారు. చివరకు చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు.చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో పార్టీ శ్రేణులు చేసిన పోరాటాలు, కార్యకర్తలు చేసిన త్యాగాలు వృథా కాలేదని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుపరిపాలన, అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్తో కలిసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నాడు జరిగిన పరిణామాలను గుర్తు చేసుకుంటూ " నిజం గెలిచింది " పేరుతో కాగడాల ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రబాబుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిన వైసీపీకి ప్రజలు తగిన సమాధానం చెప్పారని అన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని ప్రజలు విశ్వసించారని, అయితే అప్పటి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తన రాజకీయ పతనానికి తానే కారణమయ్యారని విమర్శించారు. ప్రజల తీర్పుతో చంద్రబాబుపై తమకు ఉన్న విశ్వాసాన్ని ప్రజలు స్పష్టం చేశారని అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.





నిజం గెలిచింది... నీతి నిలిచింది.!

చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు.
కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం.
నాటి చీకటి రోజుకు నిరసనగా
53 కొవ్వొత్తులు వెలిగించిన మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల సెప్టెంబరు 09 (రిపబ్లిక్ న్యూస్)

ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై గత వైసీపీ పాలకులు బనాయించిన అక్రమ కేసుల కుట్ర వీగిపోయిందని, అంతిమంగా 'నిజం గెలిచి, నీతి నిలిచింది' అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, ఆనాడు ఆయనను నిర్బంధించిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం భారీ బహిరంగ సభను నిర్వహించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు 53 కొవ్వొత్తులు వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు మాట్లాడుతూ సరిగ్గా మూడేళ్ల క్రితం (9 సెప్టెంబర్ 2023) వేళ రాజకీయ దురుద్దేశంతో, కక్షపూరితంగా జగన్ ప్రభుత్వం చంద్రబాబు ని నంద్యాలలో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిందని గుర్తుచేశారు. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు గారు ప్రజల ఆశీస్సులు, న్యాయస్థానాల తీర్పులతో కడిగిన ఆణిముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని అన్నారు. ప్రజాబలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కి శ్రీరామరక్ష అని, నాడు చీకటి రోజును సృష్టించిన వారికి ప్రజలే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. నాటి అక్రమ అరెస్టు, 53 రోజుల నిర్బంధానికి నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సేవకే అంకితమైన చంద్రబాబు నాయుడు కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' నినాదంతో ప్రజలు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు కి సంఘీభావం ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, డాక్టర్ బాబాన్, చాబోలు ఇలియాస్, మునియార్ ఖలీల్, జిల్లెల్ల శ్రీరాములు, జైనాబి, మిద్దె ఉసేని, ఉప్పరి సురేష్, చలం బాబు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

వైసిపిపాణ్యం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం.

పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




కల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 9(రిపబ్లిక్ న్యూస్)
కల్లూరు అర్బన్ పరిధిలోని ముజాఫర్ నగర్ ఎ.=. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పాణ్యం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.పాణ్యం నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కష్టకాలంలో కూడా తనకు అండగా నిలబడి, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ఐక్యంగా విజయవంతం చేస్తున్నారని, వారి అభిమానానికి, నమ్మకానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. కార్యకర్తలే తనకు దేవుడు ఇచ్చిన వరమని అన్నారు.మన పార్టీ కోసం, మన కోసం కష్టపడుతున్న ఏ నాయకుడిని, ఏ కార్యకర్తను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఐదు సంవత్సరాల్లో అనేక మంది నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారికి జరిగిన అన్యాయాలను తాను స్వయంగా చూశానని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఏ గ్రామంలో ఎవరు పార్టీ కోసం కష్టపడ్డారో, ఎవరు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో ప్రతి విషయం తనకు గుర్తుందని, సమయం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండాలని, ఎవరి మీదా అనవసరంగా ఎంటర్ కాకుండా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలని సూచించారు.కర్నూలు జిల్లా మీద నిజంగా తెలుగుదేశం నాయకులకు ప్రేమ ఉందా.అని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అనుమానాస్పద అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ విషయంలో తాము ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం, బెదిరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.పరిశ్రమలు రావాలి,స్థానికులకు ఉద్యోగాలు రావాలి.పరిశ్రమలకు తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు రావాలి, ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తెలిపారు. అయితే రైతుల భూములు తీసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ముందుగా ఆ రైతు కుటుంబాల పిల్లలకు, ఆ గ్రామంలోని చదువుకున్న యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్థానికంగా 70 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు, మిగిలిన 30 శాతం ఇతర ప్రాంతాల వారికి కల్పించే విధానం ఉండాలని కోరారు. పరిశ్రమల అభివృద్ధి పేరుతో స్థానిక ప్రజలకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు,రాజకీయాలు శాశ్వతం కాదు. ప్రభుత్వాలు శాశ్వతం కాదు. అధికారం కూడా శాశ్వతం కాదు. ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఈరోజు స్థానిక ప్రజలకు, రైతులకు, యువతకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలు కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పాణ్యం నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే సిద్ధం కావాలని కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే విధంగా ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వారి పక్షాన నిలబడి నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం



వాళ్లు ఏం మాట్లాడినా మనం భయపడాల్సిన అవసరం లేదు. మన బలం మన కార్యకర్తలు. మన ఆస్తి మన నాయకులు. మన ఐక్యతే మన బలం అని అన్నారు.ప్రజల సమస్యల కోసం పోరాడుదాం. రైతుల కోసం పోరాడుదాం. నిరుద్యోగ యువత కోసం పోరాడుదాం. మన కార్యకర్తలకు న్యాయం జరిగేలా పోరాడుదాం. పాణ్యం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని మరింత బలంగా తయారు చేద్దామని పిలుపునిచ్చారు.మీ అందరి సహకారం, కష్టం, ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్దామని, మన కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , పాణ్యం నియోజకవర్గ అబ్జర్వర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి , పాణ్యం నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండల గ్రామాల లో కొత్త పింఛన్ల పంపిణీకి ఆమోదించడంతో దరఖాస్తుల పక్రియ ఊపందుకుంది





ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9(రిపబ్లిక్ న్యూస్) ప్రభుత్వం కొత్త పెన్షన్ల పంపిణీకి ఆమోదించడంతో దరఖాస్తుల ప్రక్రియ ఆయా స్వర్ణ గ్రామ కార్యాలయాలలో ఊపందుకుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల పరిషత్ పరిధిలో ఓర్వకల్లు స్వర్ణ గ్రామ కార్యాలయంలో పెన్షన్ల దరఖాస్తు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ కర్నూల్ శ్రీధర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ విదానంపై అవగాహన కల్పించడం జరిగినది మరియు దరఖాస్తుదారులు ఎక్కువసేపు వేచి ఉండకుండా స్వర్ణ గ్రామ సిబ్బంది దరఖాస్తు తయారీలో,ఆన్లైన్ చేయుటలో డిజిటల్ సహాయకులు వారికి సహకారంఅందించుచున్నారు. గత 2 రోజులలో ఓర్వకల్లు స్వర్ణ గ్రామ ములో 55 పించన్ దరఖాస్తులు ఆన్లైన్ చేసినట్లు ఏం నాగ అనసూయ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణ గ్రామ అధికారి సుధీర్ నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గోవింద్ రెడ్డి , ఓర్వకల్లు మండల నాయకులు రాంభూపాల్ రెడ్డి పాల్గొనడం జరిగినది

ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు

చీకటిలో గ్రామాలు.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్.
విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే విచిత్ర వాతావరణ పరిస్థితులతో ఉక్కపోతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా, గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది.
విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలుసుకునేందుకు ప్రజలు సబ్‌స్టేషన్ సిబ్బందికి ఫోన్లు చేసి సమాచారం కొరగా , కరెంటు సరఫరా పునరుద్ధరణ సమయం తమకే తెలియదని సిబ్బంది చెప్పడంతో ప్రజలు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.
ముఖ్యంగా గ్రామాల పేద ప్రజలు అగ్గిపెట్టె లాంటి చిన్నచిన్న ఇళ్లలో నివసించే కుటుంబాల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. గాలి, వెలుతురు లేక అగ్గిపెట్టెలాంటి గదుల్లో పసిబిడ్డలను ఉంచుకుని తల్లులు పడుతున్న వేదన వర్ణనాతీతంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
విద్యుత్ కోతలు తప్పనిసరి పరిస్థితుల్లో విధించాల్సి వచ్చినా కనీసం ముందస్తుగా ప్రజలకు సమాచారం అందించాలని వారు కోరుతున్నారు. విద్యుత్ నిలిపివేసే సమయం, పునరుద్ధరించే సమయం గురించి అధికారులు స్పష్టత ఇస్తే ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, అనవసర విద్యుత్ కోతలను నివారించడంతో పాటు తప్పనిసరి కోతలపై ముందస్తు సమాచారం ప్రజలకు అందించాలని గ్రామీణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చీకటిలో ఎటు నుంచి ఏ విషపాములు, తేళ్లు,వస్తాయో ఏ ప్రమాదం జరుగుతుందో అని గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ ఆవేదన చెందుతున్నారు

అగ్రహారం ఆర్ఆర్ 2 త్రాగునీటి సమస్య పరిష్కరించండి.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్.
ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీ పరిధిలో అగ్రహారం ఆర్ఆర్2 గత కొద్ది రోజుల నుంచి త్రాగునీటి సమస్యను గ్రామస్తులు ఎదుర్కొంటున్నారని అగ్రహారం ఆర్ఆర్ టు లో త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల అభివృద్ధి అధికారి ఎం వి ఎన్ రాజేంద్రను కోరినట్లు వైఎస్ఆర్సిపి పార్టీ రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ గుంతకల్ డి ఆర్ యు సి సి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి తెలిపారు గత కొద్దిరోజులు గా ఈ ప్రాంత ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, అధికారులు సత్వరమే సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు నీటి కొరత ఎక్కువగా ఉన్నందువలన ఇన్చార్జి సెక్రటరీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈని త్రాగునీటి సమస్య గురించి వివరించినట్లు తల్లెం భరత్ కుమార్ రెడ్డి తెలిపారు,అనిల్ స్వామి పోకూరి యానాది ఎక్స్ ఎంపీటీసీ పోకూరు మురళి శీను బాల బత్తల హరి దినేష్ వెంకటేశు సుబ్రహ్మణ్యం రమణ కలిసి ప్రస్తుతం ట్రాన్స్ఫారాలు మరియు నూతనంగా ఏర్పాటు చేయాల్సిందని,బోరు మోటర్లు పరిశీలించి అధికారులతో గ్రామంలో పర్యటించడం జరిగింది మరియు గ్రామ ప్రజలు అధికారులు దృష్టికి మరియు నాయకులు దృష్టికి గత కొద్దిరోజులుగా అగ్రహారం గ్రామంలో ఆర్ఆర్ 2 లో నీళ్లు కొరత ఎక్కువగా ఉన్నందువలన విద్యార్థులకి



మరియు ప్రజలకి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల ముందు వాళ్లు గట్టిగా విజ్ఞప్తి చేశారు,కొత్త మోటర్లు ఏర్పాటు చేసి నీటి కొరత తీర్చాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎంవిఎన్ రాజేంద్ర, డిప్యూటీ ఎండిఓ రామ్మోహన్ రెడ్డి, పలువురు అధికారులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరు కానున్న ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి

ప్రత్యేక ఆహ్వానం పలికిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:
తెలంగాణను ప్రపంచ పెట్టుబడులు, వ్యవసాయ వాణిజ్యం, పారిశ్రామిక అవకాశాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో 2026 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక లి"తెలంగాణ రైజింగ్ సమ్మిట్"లిక హాజరుకావాల్సిందిగా ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఉదయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, ఉత్పాదక సామర్థ్యం, ఎగుమతి అవకాశాలను ఆయనకు వివరించడంతోపాటు



తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లక్ష్యాలు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులను భారీగా పెంచడం, ఇరు ప్రాంతాల మధ్య వ్యవసాయ వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించడం, దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ నుంచి పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన మాంస ఉత్పత్తులు, అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విత్తనాల కొనుగోలుపైనా శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్ ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు, విస్తారమైన ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యతతో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించగలవని ఆయన పేర్కొన్నారు. "తెలంగాణ రైతు పండించిన ధాన్యానికి అంతర్జాతీయ మార్కెట్ ద్వారాలు తెరవడమే మా ప్రభుత్వ లక్ష్యం. బియ్యం ఎగుమతులు విస్తరించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతోపాటు రైస్‌మిల్లర్లు, విత్తన కంపెనీలు, మాంస ఉత్పత్తిదారులు, ఆహారశుద్ధి పరిశ్రమలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగా కాకుండా ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానమైన లాభసాటి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలకు అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం, ఆహారశుద్ధి, విత్తనోత్పత్తి, ఎగుమతులు, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడుల రంగాల్లో తెలంగాణ--ఫిలిప్పీన్స్ మధ్య నూతన భాగస్వామ్యానికి ఈ సమ్మిట్ బలమైన పునాది వేస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆయుష్ విద్యార్థులకు స్టైఫండ్ డబుల్..

భారీగా పెంచుతూ జీవో జారీ

సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన స్టూడెంట్స్.

జీవో కాపి అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,సెప్టెంబరు 09 (రిపబ్లిక్ న్యూస్)
ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైఫండ్లను భారీగా పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటివరకు హౌస్ సర్జన్లకు నెలకు రూ. 13,754గా ఉన్న స్టైఫండ్‌ను రూ. 29,792కు పెంచారు. పీజీ విద్యార్థుల స్టైఫండ్ 34,385 నుంచి 74,482కు పెరిగింది. స్టైఫండ్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయుష్ విద్యార్థులు, డాక్టర్లు బుధవారం మధ్యాహ్నం, సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు పెంచిన స్టైఫండ్‌కు సంబంధించిన జీఓ కాపీని అందజేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కసారి కూడా తమ స్టైఫండ్ పెంచలేదని, దీంతో ఆయుష్ విద్యార్థులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటిది ఇప్పుడు అల్లోపతి మెడికోలతో సమానంగా తమ స్టైఫండ్‌ను పెంచడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయుష్ విద్యార్థులు, డాక్టర్ల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మంత్రి



దామోదర్ రాజనర్సింహ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్‌లో మంచి వైద్యులుగా ఎదిగి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. యువతే దేశ భవిష్యత్తు.. విద్యార్థులే భావి పౌరులు అని మంత్రి అన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజంలో గుణాత్మక మార్పుకు విద్య పునాది అని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఆయుష్ వైద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కీలక చర్యలు చేపట్టిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 700 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించి, ప్రజలకు యోగా, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆయుర్వేదం, హోమియోపతి, యునాని విభాగాల్లో 138 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించి, ఆయుష్ వైద్య విద్య, బోధన వ్యవస్థను మరింత బలోపేతం చేశామని పేర్కొన్నారు. సిద్దిపేట్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్ జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఆయుష్ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేశామని తెలిపారు. కరీంనగర్‌లో రూ. 15 కోట్ల వ్యయంతో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ హాస్పిటల్ ద్వారా ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ఆయుష్ ఆసుపత్రులు, క్లినిక్‌లను దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తూ, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆయుష్ వైద్య విధానాలకు ప్రజల్లో మరింత ఆదరణ పెరిగేలా విద్యార్థులు, యువ వైద్యులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఆయుష్ వైద్య విధానాలపై శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్త చికిత్సా విధానాలు, ఔషధాలపై పరిశోధన చేసి ఆయుష్ వైద్య విధానాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. "మీరు చదువుతో ఆగిపోవద్దు.. పరిశోధన వైపు కూడా అడుగులు వేయాలి. మన సంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని ఆధునిక పరిశోధనతో అనుసంధానం చేసి ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత యువ వైద్యులపై ఉంది" అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.పేదలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్ వైద్యులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం.



మల్లాపూర్ సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ పంచాయతీలో ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా అవార్డు గ్రహీత గురుగుబెల్లి నర్సింగరావుకు ఘన సన్మానం చేసిన సర్పంచ్ తీట్ల లహరి రాజేష్. ఈ సందర్భంగా సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. అనంతరం కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, కార్యదర్శి వినీత, వార్డు సభ్యులు కత్తి నరేష్, మాజీ సర్పంచ్ నిమ్మల భూమరెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షులు సురకంటి తిరుపతి రెడ్డి, హైస్కూల్ హెడ్మాస్తార్ రాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్తార్ శంకర్,కొత్తపల్లి ఆశోక్, మహమ్మద్ నజీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాళోజి నారాయణరావు తెలుగు భాషకు, తెలంగాణ యాసకు చేసిన సేవలను, ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు భాష యొక్క గొప్పతనం, తీయదనం, ప్రత్యేకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు తెలంగాణలోని వివిధ ప్రాంతాల యాసలను ప్రతిబింబించేలా నాటక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. “తెలుగు భాష తీయదనం” అనే పాటకు విద్యార్థులు చేసిన ప్రత్యేక ప్రదర్శన విశేషంగా అలరించింది. మరికొందరు విద్యార్థులు తెలుగు భాష గొప్పతనం, కాళోజి సాహిత్య సేవల గురించి ప్రసంగాలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల, తెలంగాణ సంస్కృతి మరియు యాస పట్ల అభిమానం పెంపొందించడమే కాకుండా, కాళోజి నారాయణరావు ఆశయాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి కలగాలి

రాజీవ్‌గాంధీ విగ్రహానికి జనసేన నాయకులు వినతిపత్రం

రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల రాష్ట్రము లో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న అర్హులైన రైతుల భూముల సమస్యను పరిష్కరించి వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాలలో వినూత్న నిరసన చేపట్టారు.

జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల అమలును కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన జనసేన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసించారు. ప్రభుత్వానికి సద్బుద్ధి కలగాలని కోరుతూ రాజీవ్‌గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం ద్వారా తమ నిరసనను వినూత్న రీతిలో వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనసేన జిల్లా సీనియర్ నాయకుడు బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, రైతులకు రుణమాఫీ తదితర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న అర్హులైన రైతుల భూములను పరిశీలించి, సమస్యలను పరిష్కరించి వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులు, కార్యకర్తలను అరెస్టులు, కేసులతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

ప్రజల హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? హామీలు అడిగితే కేసులు పెడతారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని స్పష్టం చేశారు.

ఎన్నికల హామీల అమలు, రైతుల భూహక్కులు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బెక్కం జనార్ధన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరిని విడనాడకపోతే జనసేన ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. “ప్రజల కోసం మా పోరాటం ఆగదు.. హామీలు అమలు చేసే వరకు జనసేన వెనక్కి తగ్గదు” అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జనసేన నాయకులు బత్తిని బాబు గౌడ్ గట్ల శ్రీకర్ జయపాల్ రెడ్డి మానేరు జగదీశ్ రెడ్డి జక్కని అఖిల్ బెక్కం ప్రవీణ్ అబ్బూరి ఆనంద్ రాజు గౌడ్ మిరియాల వెంకటేష్ మైదారం మారుతి శ్రీనివాస్ శ్రీనివాస్ షబ్బీర్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



తెలంగాణా జాతిపిత కె.సి.ఆర్ పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ శాసనసభ్యుడు వీర్నపెల్లి శంకరయ్య పై చర్యలు తీసుకోవాలి

--రాయికల్ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బి.ఆర్.యస్ నాయకులు

రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)



బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఉద్యమ నేత తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై అనుచితమైన నేరపూరిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు శంకరయ్య పై భారత శిక్షస్పతి నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ బి. ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్ కుమార్ మండల & పట్టణ కో. అర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డికౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్ , సర్పంచ్ లు స్వామిరెడ్డి, గుమ్మడి సంతోష్ , ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,నాయకులు గోపి రాజారెడ్డి, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, కన్నక మహేందర్, సోహైల్,రమపతిరావు, జకిలేటి హరీష్ రావు, చింత పెల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి,ఎనుగంటి రవి, కడతల లక్ష్మీ నారాయణ,నందు నాయక్, చిలుముల గంగాధర్, వాసాల రాంప్రసాద్,ఎనుగంటి రాములు, అలుపట్ల లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి , వంశీ, రాజశేఖర్ రావు, తిరుపతిరెడ్డి, బూస గంగమల్లయ్య, సత్యం గౌడ్, అంజిరెడ్డి , సత్యనారాయణ, శ్రీను నాయక్, భూక్య లక్ష్మీ, సందెల విక్రమ్,మహేష్,వినోద్, బానావత్ వెంకటేష్, తేజ, నవీన్, రాజు, ప్రణయ్ మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో కాలోజీ జయంతి సందర్బంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి విద్యార్థులకు వర్క్ బుక్స్, బూట్లు పంపిణీ చేసిన

- సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డిలు







రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో కాలోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషాదినోత్సవం, సెప్టెంబర్ -5 న నిర్వహించాల్సిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యులు నిగ భూమేశ్వర్ లు ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, పాఠశాల నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన గాజెంగి రాజేశం, ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులు పాఠశాల యస్.ఎ హిందీ వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, జీయావుద్దీన్, హన్మంతరావు, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, యండియం వర్కర్స్ లస్మమ్మ, గంగాజల లను ఘనంగా శాలువాలతొ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బందిని ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సన్మాంచి అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ నిరటి శ్రీనివాస్ ఆత్మ చైర్మన్ కటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత వర్క్ బుక్స్, బూట్లను విద్యార్థులకు అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. అనంతరం పిల్లలకు, అరటిపండ్లు, స్వీట్స్ పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

“జనం భాషకు జై కొట్టిన కాళోజీ కలం“

- రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు



రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)

ప్రజాకవిగా పేరొందిన కాళోజీ నారాయణరావు కలం జనం భాషకు జై కొట్టిందని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు యందు బుధవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరిపారుఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ,కాళోజిసామాన్యుడి భాష, యాస ద్వారా సమస్యలపై కాళోజీ గళం విప్పారని, తెలంగాణ ప్రాంత మాండలికాన్ని యాసను ఉపయోగిస్తూ, బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష లో పుస్తకాల రచన ఉండాలని కాళోజీ సూచించారని తెలిపారు.అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి..! అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అంటూఅన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు’ అని సగర్వంగా ప్రకటించి.. ఉద్యమమే ఊపిరిగా జీవించిన కాళోజి నారాయణరావు ను స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎ.పద్మ,జి.తరంగణి,పి.రమేష్,యస్.శోభ, యం.రమ సి.ఆర్ పి. కె.రవీందర్ బి.శాంతయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాతృమూర్తి లక్ష్మి దశదినకర్మకు హాజరైన ఐ హెచ్ ఆర్ ఎం సి అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

రాయికల్ మండలం సెప్టెంబర్,09(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాల్ మునిసిపల్ చైర్మన్ మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మరణించారు ఆమె దశదినకర్మకు హాజరైన ఇంటర్నేషనల్ ఉమేష్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడేపు రాజమౌళి మాట్లాడుతూ పుట్టిన ప్రతి వ్యక్తి మరణించడం అందరికీ తెలుసు దాని గురించి బాధపడవద్దని మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ వారి అన్నయ్య ప్రకాష్ ఈ సందర్భంగా ఓదార్చారు ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ సుందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

రాయికల్ లో వృద్ధురాలి చైన్ చోరీ... ముగ్గురు అరెస్ట్



రాయికల్ మండలం సెప్టెంబర్09(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో వృద్ధురాలి మెడలోని బంగారు చైను చోరీ కేసును పోలీసులు చేదించారు, ఇటిక్యాల ఎక్స్ రోడ్డుకు చెందిన పల్లికొండ నరేష్ తూపారపు నవనీత్, కల్లెడ మనోజును అరెస్టు చేశారు, వారి వద్ద నుంచి 1.5 తులాల బంగారు చైను, వాటి విలువ సుమారు రెండు లక్షలు, బైకును స్వాధీనం చేసుకున్నారు, కేసును చేదించిన రాయికల్ పోలీసులను జగిత్యాల డిఎస్పి కె పురుషోత్తం రెడ్డి అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు రేగుంట పాఠశాలలో ఘన సన్మానం



మల్లాపూర్ సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా అవార్డు గ్రహీత గురుగుబెల్లి నర్సింగరావును రేగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 23 సంవత్సరాల సుదీర్ఘ సేవ కాలానికి లభించిన గుర్తింపు అని ముమ్ముందు ఇదే అకుంఠిత దీక్షతో నాణ్యమైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇంకా తమవంతు కృషి చేసి జిల్లా విద్యాశాఖకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, రాజారత్నం, గోవర్ధన్, జనార్ధన్, కృష్ణ, రమేష్, మానస, మౌనశ్రీ, లాస్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రజలకు సత్వర, పారదర్శక రెవెన్యూ సేవలు అందించాలి

ప్రభుత్వ భూముల పరిరక్షణకు సమగ్ర డేటా సిద్ధం చేయాలి

భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి

రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్





నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 09 (రిపబ్లిక్ న్యూస్)

ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత సత్వరంగా, పారదర్శకంగా అందించడంతో పాటు భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి జిల్లా రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత భూముల జాబితా, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రీ-సర్వే, రెవెన్యూ-1 సేవలు, హౌసింగ్ ఫర్ ఆల్, భూసేకరణ, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్, ఓఆర్సిఎంఎస్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు.

ఇళ్ల స్థలాల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మొత్తం 17,574 దరఖాస్తులు అందగా, జాయింట్ కలెక్టర్ లాగిన్ ప్రకారం 5,355 దరఖాస్తులు అర్హత పొందగా, 7,627 అనర్హత పొందాయని... మరో 4,592 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో 327 గ్రామాల్లో 589 లేఅవుట్లను ఏర్పాటు చేసి మొత్తం 81,588 ప్లాట్లను 4,830.365 ఎకరాల్లో అభివృద్ధి చేయగా ఇందులో 4,548 ఎకరాల ప్రభుత్వ భూమిని వినియోగించగా, 282.30 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించేందుకు రూ.37.60 కోట్లు ఖర్చు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కొత్త మార్గదర్శకాల మేరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జనవరి 2025 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాత విధానంలో కేటాయించిన 1.5 సెంట్లు, 1 సెంటు స్థలాల్లోనే ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే వాటినే కొనసాగించాలని, కొత్త విధానం ప్రకారం ఎక్కువ స్థలం కోరుకునే లబ్ధిదారుల కోసం ఖాళీగా ఉన్న ప్లాట్లలో పక్కపక్కనే ఉన్న రెండు ప్లాట్లను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ భూముల పూర్తి వివరాలు సిద్ధంగా ఉండాలి

ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల పూర్తి వివరాలు రెవెన్యూ అధికారుల వద్ద ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్ భూములు, వాగులు, వంకలు, కొండలు, అబ్జెక్షనబుల్, అన్‌అబ్జెక్షనబుల్ పోరంబోకు భూములతో పాటు ఖాళీగా ఉన్న భూములు, ఆక్రమణలు, కోర్టు వివాదాల్లో ఉన్న భూముల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. యానిమల్ కాంప్లెక్స్, వెల్‌నెస్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అవసరమైన భూములను ముందుగానే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన 5 నుంచి 7 ఎకరాల భూమిని గుర్తించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి 15 రోజుల్లో ప్రతిపాదనలు పంపాలని పాణ్యం తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. సేకరించిన భూముల సమాచారాన్ని ఎన్ఐసి పోర్టల్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా పరిశ్రమలు, వివిధ ప్రాజెక్టుల స్థాపనకు అనువైన భూముల వివరాలు పారిశ్రామికవేత్తలు, సంస్థలకు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

భూ సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనం పెంచాలి - జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

జిల్లాలో ప్రతి వారం పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీలలో 10 నుంచి 20 వరకు డాటెడ్ ల్యాండ్స్, 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు, ఆర్డీఓలు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పూర్తిగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఆరు నెలలకు మించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి, అవసరమైన స్థాయిలో క్లియరెన్స్ పొందాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల ఫైళ్ల పురోగతిని సమీక్షించి, ప్రజల సమస్యలు అనవసరంగా జాప్యం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించిన సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. గ్రామం, సర్వే నంబర్ ఆధారంగా భూమి సరిహద్దులు, స్వభావం, ఆక్రమణలు, నీటి వనరులు తదితర అంశాలను ముందుగానే పరిశీలించేందుకు అందుబాటులో ఉన్న డిజిటల్ వనరులను అధికారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భూమికి సంబంధించిన ఎన్ఏడి, అలినేషన్, ఇతర ప్రతిపాదనలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లే ముందే సంబంధిత భూమి పరిస్థితిని పరిశీలించడం ద్వారా సమయం ఆదా అవుతుందని తెలిపారు.

'గుడ్ ప్రాక్టీసెస్'గా ఉత్తమ పరిష్కార విధానాల నమోదు

తహసీల్దార్లు, మండల సర్వేయర్లు తమ స్థాయిలో పరిష్కారం కాని కనీసం మూడు ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలతో నివేదిక సమర్పించాలని జేసీ ఆదేశించారు. రెవెన్యూ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించిన ఉత్తమ విధానాలను 'గుడ్ ప్రాక్టీసెస్'గా నమోదు చేసి ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్యపై పదేపదే పిజిఆర్ఎస్‌కు వచ్చే పరిస్థితి లేకుండా మండల, డివిజన్ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో డిఆర్ఓ రామునాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ శ్రీరామ్, ఆర్డీఓలు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన 'ప్రత్యేక' పాలన

గ్రామ పంచాయతీలను పట్టించుకోనీ ప్రత్యేక అధికారులు -వారానికోసారి కూడా గ్రామాలకు రాని వైనం

గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు -క్షీణిస్తున్న పారిశుధ్య నిర్వహణ





బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 09, (రిపబ్లిక్ న్యూస్):- బండి ఆత్మకూరు మండలంలోని పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వల్ల వారు చుట్టపు చూపుగా కూడ గ్రామాలకు రావడం లేదనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పంచాయతీల పాలన అస్తవ్యస్థంగా మారి పోయింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా పైపులైన్ల లీకేజీలు, చేతి పంపులు మరమ్మతులకు నోచుకోకపోవడం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఇప్పటికే బండి ఆత్మకూరు జగనన్న కాలనీలో ప్రజలు త్రాగు నీరు అందించాలని కాలనీలోని మహిళలు నిరసన చేపట్టడం, మండలంలోని ఈర్నపాడు గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు పారిశుద్య నిర్వహణ పై నిరసన తెలపడం వంటి అంశాలే ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. వీటితోపాటు మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సమస్యలతోనే ప్రజలు సతమతమవుతున్నారు.

ఇటీవల సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో పంచాయతీల పాలనావ్యవహారాలను చూసేందుకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రత్యేకాధికారుల పాలన మొదలై దాదాపు మూడు నెలలవుతోంది. నిధులు లేమికి తోడు తమకున్న శాఖారపరమైన విధులే కాకుండా గ్రామాల ప్రత్యేక అధికారుల అదనపు బాధ్యతలు అప్పగించడంతో సదరు అధికారులు పల్లెలను పెద్దగా పట్టించుకోవడం లేదు. నామమాత్రంగానైనా పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా స్థానికంగా పంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి. మరమ్మతులు అటకెక్కాయి. ప్రత్యేకాధికారుల పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడేసుకున్నారు. పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన రావడంతో అధికారులు అదనంగా వారికి అనుకూలమైన గ్రామ నాయకులకు అనధికారిక అనుమతులు అప్పజెప్పారు. దీంతో స్థానిక రాజకీయ నాయకులు చిన్న చిన్న పనులు చేయాలంటే కూడా రాజకీయ కోణంలో ఆలోచిస్తూ ఉన్న నిధుల్లో ఒక్క పైసా కూడా లేకుండా కాజేస్తున్నారు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదు. గతంలో సర్పంచ్ లు చేపట్టిన పలు పనులకే బిల్లులు పెండింగ్‌లో ఉండడటంతో కొంత మంది సర్పంచులు అధికారుల చుట్టూ కూడ తిరుగుతూ ఉన్నట్లు సమాచారం. కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత ఎల్ నీనో ప్రభావంతో బోర్లలో నీరు అందడం లేదు. గ్రామాల్లో ఇప్పటికే నీటి ఎద్దడి తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.దీనికితోడు పారి శుధ్యం మెరుగుపడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అవకాశం ఉంది. పారిశుధ్య చర్యలు తీసుకోకపోతే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాతృశాఖకే పరిమితం

గ్రామ సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. మండల అధికారులకు ఒక్కొక్కరికి నాలుగు పంచాయతీల చొప్పున బాధ్యతలు అప్పగించారు. వారికి ఇప్పటికే పనిభారం అధికంగా ఉండడంతో పంచాయతీల బాధ్యతలను చూడడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా ఆయా శాఖల అధికారులు అయితే తమ మాతృశాఖకే పరిమితమవుతున్నారనే ఆరోపణలున్నాయి. సొంత శాఖ విధులతో పాటు ఉన్నతాధి కారులు సమీక్షలు, సమావేశాలకు హాజరుకావడం వంటి బాధ్యతలు కూడా ఉంటాయి. ప్రత్యేకాధికారులు వారంలో కనీసం రెండు పర్యాయాలైన గ్రామాలకు వెళ్లాల్సి ఉన్న సమయ భావం




వల్ల వెళ్లడం లేదు. ఫలితంగా స్థానిక పంచాయతీ కార్యదర్శులు అదనపు భారం పడుతున్నది.

పంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో అనేక గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కనీసం పైప్‌లైన్లు చాలా చోట్ల లీకై నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు, పాడైన బోర్లను బాగు చేయించేవారు కరవయ్యారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్నా సరిపోక పంచాయతీలకు ఇక్కట్టు తప్పడం లేదు. పాలక వర్గం ఉన్న సమయంలో అప్పోసప్పో చేసి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో ప్రత్యేకాధికారులు పట్టించుకోవడం లేదు. దీనికితోడు ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరిపో యింది. గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగింది. ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పపోవడంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైన ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చూపాలనీ కోరుతున్నారు.



ఐదుగురు రౌడీషీటర్లపై జిల్లా బహిష్కరణ వేటు

కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఉత్తర్వులు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనల మేరకు చర్యలు



కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఐదుగురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పోలీసు కార్యాలయం వెల్లడించింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ చేసిన ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఐఏఎస్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.కర్నూలు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని షరీన్‌నగర్‌కు చెందిన వడ్డే రామాంజనేయులు ఏ వడ్డే అంజి (కిరాయి హంతకుడు షీట్ నం. 1), వడ్డే తులసి కుమార్ (రౌడీషీట్ నం. 389), వడ్డే రేవంత్ కుమార్ (రౌడీషీట్ నం. 387), వడ్డే శివకుమార్ (రౌడీషీట్ నం. 388), పఠాన్ ఇమ్రాన్ ఖాన్ (సస్పెక్ట్ షీటర్ నం. 216)పై ఈ చర్యలు తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం వడ్డే రామాంజనేయులు ఏ వడ్డే అంజిపై జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 17కు పైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివకుమార్, వడ్డే తులసి కుమార్‌లపై ఐదు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పఠాన్ ఇమ్రాన్ ఖాన్‌పై సుమారు 19 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడించారు.వీరిపై హత్య, దోపిడీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు, జులుం, హత్యాయత్నం తదితర కేసులు నమోదైనట్లు పోలీసులు పేర్కొన్నారు. పలుమార్లు కేసుల్లో రిమాండ్‌కు వెళ్లినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు. 2022లో వడ్డే రామాంజనేయులు, పఠాన్ ఇమ్రాన్ ఖాన్‌లను పీడీ యాక్ట్ కింద నిర్బంధించి కడప సెంట్రల్ జైలుకు తరలించినప్పటికీ, అనంతరం కూడా వివిధ కేసుల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో వారి క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ ఐదుగురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో రౌడీయిజానికి పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని సూచించారు.చెడు నడత కలిగిన మరికొందరిపై కూడా జిల్లా బహిష్కరణకు సంబంధించిన చర్యలను పరిశీలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

పాత్రికేయుల అరెస్ట్ అక్రమం

చిన్న ఆస్పత్రిని అభివృద్ధి చేయాలి :సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేరంగుల చంద్రశేఖర్.



నంద్యాల సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్) :

నంద్యాల జిల్లా మంత్రి ఎన్ఎండి ఫారుక్ నియోజకవర్గం లో అవినీతి పాలన రాజ్యమేలుతుందని. ఐ న్యూస్ విలేకరులు నాగచంద్రుడు , సురేష్ కి తమ మద్దతు తెలుపుతున్నామన్న సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేరంగుల చంద్రశేఖర్. ఆరోపించారు

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనకలపేటలోని చిన్నాస్పత్రి సమీపంలో ఉన్న మాతా శిశు సంక్షేమ కాన్పుల ఆసుపత్రి లో గతంలో ఎంతో మంది మహిళలు తమ బిడ్డలకు జన్మనిచ్చారు. అక్కడ మహిళలకు ఉచితంగా సేవలందించేవారు. ఎంతమంది ప్రముఖులు కూడా ఈ ఆసుపత్రిలో జన్మించారు. అలాంటి ఆసుపత్రిలో నేడు వైద్య సేవలు కనుమరుగై కేవలం ప్రజలకు టీకాలు మాత్రమే వేస్తున్నారు. ఈ ఆస్పత్రి మన మంత్రి ఎన్ఎండి ఫారుక్ నివాసానికి అతి సమీపంలో ఉంది. ఈ ఆస్పత్రిలో 20 నుండి 30 పడకలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఆస్పత్రిలో వైద్యుడిని, సహాయకులను నియమించకపోవడం వల్ల ఆ పరికరాలన్నీ మూలన పడ్డాయి. మన నాయకులకు కమిషన్లు, వాటాలు ఇప్పించే పనుల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు ఉచితంగా సేవలు చేసే ఆసుపత్రులపై ఉండడం లేదని ప్రజలు బాధపడుతున్నారు. అలాగే కర్నూల్ లో కూడా ఎంతో ప్రాముఖ్యత ఉన్నా గడియారం ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుందని తెలియగానే అక్కడ మంత్రి టీజీ భరత్ సి ఎస్ ఆర్ గ్రాంట్స్ కింద నిధులు తెప్పించి ఆసుపత్రిని ఎంతో ఆకర్షణీయంగా తయారు చేయించి అక్కడి ప్రజలకు వైద్య సేవలు అందించడంతో ఆయన సేవలను ప్రజలు కొనియాడుతున్నారు.

కానీ మన నంద్యాల జిల్లాలో మాత్రం పేరుకు ఎన్ఎండి ఫారుక్ మంత్రి అయిన పెత్తనం మాత్రం అతని కుమారులు ఎన్ ఎండి ఫిరోజ్, ఎన్ ఎండి ఫయాజ్ దే అని ప్రజలు చెబుతున్నారు. ఎందుకంటే ఎన్ఎండి ఫరూక్ కుమారులకు స్వలాభం మీద ఉన్న ఆసక్తి ప్రజలకు సేవ చేయడం మీద లేదని చర్చించుకుంటున్నారు. వీళ్ళ ఆగడాలు ఎలా ఉన్నాయంటే మళ్ళా ఈ పదవి వస్తుందో లేదో దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నట్టు వీళ్లు అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్నారు. వీళ్ళ గురించి ఐ న్యూస్ లో వార్త ప్రచారం చేసినందుకు రిపోర్టర్లు నాగచంద్రుడు, సురేష్ ఇళ్లకు అర్ధరాత్రి వెళ్లి కుటుంబాలను భయభ్రాంతులను చేస్తూ వాళ్ళను బంధించి తీసుకుపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవేళ వాళ్ల వార్తా పట్ల అభ్యంతరాలు ఉంటే న్యాయస్థానంలో చూసుకోవాలి కానీ అర్ధరాత్రి వెళ్లి బంధించడానికి వాళ్లేమి దేశద్రోహులు, టెర్రరిస్టులు కాదు కదా. ఇలాంటి ప్రవర్తన సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తుందని తెలిపారు. రిపోర్టర్లకు సూర్య సేన తరపున మద్దతు తెలుపుతున్నామని దే రంగుల చంద్రశేఖర్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com